# ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలి: సీపీ తరుణ్‌జోషి



**సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీపీ తరుణ్‌జోషి, డీసీపీ రాజేష్ చంద్ర, జిల్లా పోలీస్ అధికారులు**

భువనగిరి నేరవిభాగం, న్యూస్‌టుడే: ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని పైస్థాయి అధికారులకు తెలియజేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా నేర సమీక్ష సమావేశాన్ని డీసీపీ రాజేష్ చంద్రతో కలిసిన నిర్వహించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు, చట్టం, సెక్షన్ల మీద అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి నిబంధనలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతిని సీపీ సమీక్షించి స్టేషన్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ లక్ష్మినారాయణ, ఏసీపీలు రవి కిరణ్‌రెడ్డి, రమేష్, మధుసూధన్‌రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client Smt. Pooja

# నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీపీ తరుణ్ జోషి, సమావేశంలో పాల్గొన్న డీసీపీ రాజేశ్ చంద్ర, పోలీస్ అధికారులు

- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి

సాక్షి, యాదాద్రి: నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. మంగళవారం యాదాద్రి జోన్ డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలు, ఇతర అధికారులతో భువనగిరిలో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా యాదాద్రి జోన్‌లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, పెండింగ్, ఇతర కేసుల విచారణ, పురోగతిపై సమీక్షించారు. కొన్ని కేసులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఎందుకు ఉంటున్నాయని ఆయా స్టేషన్ల పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీ మాట్లాడుతూ యాదాద్రి జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు.

**ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలి**

రానున్న లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ తరుణ్ జోషి అన్నారు. యాదాద్రి జోన్ పరిధిలో ఎనిమిది స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ఇతర నిషేధిత వస్తువులను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపుపై స్పష్టతతో ఉండాలని సూచించారు. ఆయా స్టేషన్ల సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర ఉన్నారు.